# పేచీల పెదబాబు

వల్లూరి చినరథాంగపాణి




ఈపేరు నాకు చాలా కాలమైంది వచ్చి- చాలామందిని కాల్చుకు తిన్నాను. కాని యిప్పట్లో నాఆరోగ్యం ఆకాశానికి దారి తీస్తో న్నందువల్ల మావూరి తగాదాలమారి సంఘం నాకు తిలోదకాలు వదలవలసి వస్తుందేమో- యీసంగతి ముందే మాఆవు గ్రహించి బెంగ పడి రోగపీడితయై ఘుడియో ఘుడియో అంటూ ఉండగా మ్యునిసిపాలిటీవారు దానిని తీసి వేయించుటకు రూలుప్రకారం అయిదు రూపా యీలు నావద్దనుంచి వసూలుచేయుదురేమో యని ఆసొమ్ము తప్పించుకొనే ఫక్కీ పడక కుర్చీ లో నేను ఆలోచించుచుండగా వక యాయ వారపు బ్రాహ్మణుడు అదృష్టముచేత నాయింటి లోనికి వచ్చెను- నేను ఆయనతో "శాస్త్రుల్లు గారూ అంతా క్షేమమా? అనగానే "ఏమిటో అలాగే మీ అనుగ్రహంచేత. మీరు యీ మధ్య యింటివద్దనే వుంటున్నారూ" అని కుశల మడిగెను- అందులకు నేను "నాశరీరస్థితి అను మానంగానే వుండి మీలాటి చిరకాల పరిచితు లకు నాచేతిమీదుగా వకతృణం సొమ్ము ముట్ట చెప్పకపోతినిగదా యనియే నాచింత. నా కొడుకులు ఉద్దండ పిడుగులు నాయనా! 'నా ఉత్తరక్రియలూ దానాలూ వగయిరాలు నేనేం చూడొచ్చానా? ఏదో యింత బ్రతికివున్నప్పుడే గోదానం వకటి చేసుకోవలెనని ఆశపడుతూ వుండగా సమయానికే మీరు చక్కావచ్చారు" అని నేను ఎఱవేయగానే ఆబాపడు 'సెబాస్, యీవేళ లేచిన వేళా విశేషం! అయాచితముగా వక ఆవు దొరికినది నాకు' అని "చిత్తం, తమ అనుగ్రహం వుంటే నాకేమి లోటు!" అనెను- "వహావ్వా! ఈవెఱ్ఱి బ్రాహ్మడు టోపీలో పడ్డా డురా" యని తత్క్షణమే నాకొడుకులచేత ఆబక్క యావును లేవనెత్తించి ఆముష్టిబాపని చేతిలో దానితోక నుంచి "సంప్రత తేన్నమమా" యం టిని- తోడనే ఆవిప్రుడు "లోభిచేతిలో మేత తక్కువై చిక్కిపోయింది, మాయింటికి రానీ అదే బాగుంఛుందయా" అని సంబరపడుతూ ఆనడువలేని పసరమును కష్టముతో తోలి మా దొడ్డి గుమ్మము దాటించిన వెంటనే ఆగోవు "హాగీ" యనెను- తోడనే ఎక్కడనుండియో

మునిసిపాలిటీవారు వచ్చి దానిని మోయించు టకుగాను అయిదు రూపాయిలు తెమ్మని పాప మాముష్టి బ్రాహ్మణుని నిర్బంధించగా ఆతడు తెల్లపోయి ఏమియు తోచక "చిత్తం ఈయావు పెదబాబుగారిదండి" అనెను- ఇది యావత్తూ నేను చూస్తూవుండి "ఎవడా అంటోంటా? నాయావును నీకిచ్చి వేయలేదూ? కాదంటే చెప్పు పట్టుకొని కొడతా"నని మా సావిట్లోనుంచి బొబ్బపెడితిని- బ్రాహ్మడు అందుకు మారుచెప్పలేక "చిత్తం నాకీయావు వద్దు నా మామూలు అక్షయపాత్రకు పోనిండు" అని మొఱపెట్టగా మ్యునిసిపలువారు అందుకు అడ్డగించి అయిదురూపాయిలు వెంటనే చెల్లించక పోతే ప్రాసిక్యూషను చేసి ఇరవై అయిదు రూపాయిలు జరిమానా వేస్తామని బెదరించిరి- ఆ బ్రాహ్మడికి ఆవేళ ముష్టి నాగా-

— ౦ —

తామంతా పంపే వ్యాసాలు మా కార్యాలయానికి ప్రతినెల 10-వ తేదీ లోపుగనే చేరేట్టుగా పంపమని ప్రార్థిస్తున్నాం అప్పుడు వానివానికి తగినట్టి చిత్రాల్ని బాగా ఆలోచించి, చక్కగా అమర్చడానికి వీలుంటుంది. ఆలాటి అవకాశాన్ని మాకు కల్గించాలని వ్యాసకారుల నందఱినీ వేడుకుంటున్నాం ఇది మఱచి పోకండి

